**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విలేకరులుగా పనిచేయడానికి ఆహ్వానిస్తున్నాము. సామాజిక దృక్పదం, అవినీతి, అక్రమాలపై అక్షర గళాన్ని వినిపించే దమ్మున్న విలేకరులు 'అక్షర వెలుగు' తెలుగు దిన పత్రికలో పని చేయడానికి ఈ క్రింది మేయిల్ అడ్రస్‌కు వివరాలను పంపండి

Mail: aksharavelugudaily@gmail.com

8985893382



www.aksharavelugu.com

# అక్షర వెలుగు

జనం కోసం - మన అక్షరం

తెలుగు దిన పత్రిక

శుక్రవారం

27. 05. 2022

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

సంపుటి - 01, సంచిక-89

పేజీలు - 4 వెల రూ. 5

ఎడిటర్ :

గోసుకొండ పృద్విరాజు

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak


## కుటుంబ పార్టీలనుతరిమేద్దాం

# ప్రధాని మోదీ

- పట్టుదల, పౌరుషానికి తెలంగాణ మారు
- తెలంగాణలో బీజేపీ హవా కనిపిస్తోంది
- వచ్చే ఎన్నికల్లో అధికార మార్పిడి తథ్యం
- తెలంగాణ అమరులకు నా నివాళులు



- కరోనా సమయంలో భారత్ సత్తా చాటింది
- ఇండియా అంటే బిజినెస్ అన్న స్థాయికి వచ్చాం
- భారత యువత ప్రపంచానికి నాయకత్వం వహిస్తోంది
- ఐఎస్‌బిలో చదివిన వారు విదేశాల్లో ఉన్నత పదవుల్లో ఉన్నారు
- యువత తమ శక్తిసామర్థ్యాలను దేశం కోసం ఉపయోగించాలి
- యువత కోసం ఎన్నో సంస్కరణలు చేపట్టాం
- ఐఎస్‌బి 29వ వార్షికోత్సవంలో ప్రధాని మోడీ ప్రసంగం





**హైదరాబాద్, మే 26(అక్షర వెలుగు):** హైదరాబాద్ పర్యటన లో తెలంగాణ సీఎం కేసీఆర్ ను టార్గెట్ చేసుకున్నారు ప్రధాని మోదీ. బేగంపేట ఎయిర్‌పోర్టులో బీజేపీనేతలు ఏర్పాటు చేసిన స్వాగత సభలో మాట్లాడిన ఆయన.. పరోక్షంలో టీఆర్ఎస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కుటుంబ పార్టీలను తరిమికొడితేనే రాష్ట్రం, దేశం బాగుపడుతుందని చురకలంటించారు. తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ.. తాను ఎప్పుడు వచ్చినా తెలంగాణ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారని అన్నారు. పట్టుదల, పౌరుషానికి తెలంగాణ మారు పేరని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీ హవా కనిపిస్తోందని.. వచ్చే ఎన్నికల్లో అధికార మార్పిడి ఖచ్చితంగా జరుగుతుందన్నారు ప్రధాని మోదీ. తెలంగాణ బీజేపీ ప్రభుత్వం ఏర్పాటడవం ఖాయమని స్పష్టం చేశారు."నేను ఎప్పుడు తెలంగాణకు వచ్చిన అపూర్వ స్వాగతం పలికారు. పట్టుదల, పౌరుషానికి మారుపేరు తెలంగాణ ప్రజలు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరులకు నా నివాళులు. ఉద్యమంలో వేలాది మంది మరణించారు. నిరంకుశ పాలనలో అమరుల ఆశయాలు నెరవేరడం లేదు. ప్రజలు కలలు సాకారం కాడం లేదు. కుటుంబ పాలనలో తెలంగాణ బందీ అయింది. కేవలం ఒక కుటుంబం కోసం తెలంగాణ రాలేదు. కుటుంబ పార్టీలు ప్రజస్వామ్యానికి, దేశ యువతకు అతి పెద్ద శత్రువులుగా మారాయి. కుటుంబ పార్టీ వల్ల ఎంతగా అవినీతి జరుగుతుందో దేశ ప్రజలు చూశారు. కుటుంబ పార్టీను తరిమేస్తేనే రాష్ట్రం, దేశం బాగుపడుతుంది. టెక్నాలజీ హబ్‌గా తెలంగాణ ఎదుగుతోంది. దేశ ఐక్యత కోసం సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఎంతో కృషి చేశారు. తెలంగాణను విచ్ఛిన్నం చేసేవాళ్లు నాడూ ఉన్నారు. నేడూ ఉన్నారు. యువతతో కలిసి తెలంగాణను మేం ఉన్నత శిఖరాలను తీసుకెళ్తాం." అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

2వ

## దేశం మార్పు కోరుకుంటోంది



- మార్పు తథ్యం అన్న సిఎం కెసిఆర్
- దేశంలో జరగాల్సిన అభివృద్ధి జరగలేదు
- మాజీప్రధాని దేవేవగౌడ,కుమారస్వామిలతో భేటీ
- తాజా రాజకీయాలపై సమగ్రంగా చర్చ

- దేశ రాజకీయాల్లో మార్పుకు కేసీఆర్ శ్రీకారం
- అదే లక్ష్యంతో సీఎం కేసీఆర్ దేశవ్యాప్తంగా పర్యటన
- కర్నాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి వెల్లడి

**బెంగళూరు, మే 26(అక్షర వెలుగు):** దేశ రాజకీయాల్లో మార్పులు తీసుకురావలన్న లక్ష్యంతోనే సీఎం కేసీఆర్ దేశవ్యాప్తంగా పర్యటిస్తున్నారని అన్నారు కర్నాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి. సీఎం కేసీఆర్ బెంగళూరు పర్యటనపై స్పందిస్తూ దేశవ్యాప్త టూర్‌లో భాగంగానే మాజీ ప్రధాని దేవగౌడను కలిసేందుకు కేసీఆర్ వస్తున్నట్లు తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దేశాన్ని అదోగతి పట్టించాయని అందుకే కేసీఆర్ మార్పు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ ఇప్పటికే దేవగౌడతో పలుమార్లు భేటీ అయ్యారని మరోసారి దేశ రాజకీయాలపై ఇద్దరు నేతలు కీలక చర్చలు జరపనున్నారని కుమారస్వామి తెలిపారు.

## రాష్ట్రానికి ఫెర్రింగ్ ఫార్మా సంస్థ





- రెండో యూనిట్‌ను ప్రారంభించేందుకు సంసిద్ధం
- దావోస్ వేదికగా నిర్ణయాన్ని ప్రకటించిన సంస్థ
- రూ.500 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్టు వెల్లడి
- కొనసాగుతున్న కేటీఆర్ దావోస్ పర్యటన

**హైదరాబాద్, మే 26(అక్షర వెలుగు):** దావోస్‌లో తెలంగాణకు పెట్టుబడుల వరద కొనసాగుతోంది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ కృషి ఫలిస్తోంది. పలు అంతర్జాతీయ స్థాయి కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమయ్యాయి. దాదాపు నెల క్రితమే హైదరాబాద్‌లో తన తొలి యూనిట్‌ను ప్రారంభించిన స్విట్జర్లాండ్‌కు చెందిన ఫెర్రింగ్ ఫార్మా సంస్థ.. తన రెండో యూనిట్‌ను ప్రారంభించేందుకు సిద్ధమైంది. దావోస్ వేదికగా ఈ నిర్ణయాన్ని ప్రకటించింది. ఇందుకోసం రానున్న రెండు మూడేండ్లలో రూ.500 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్టు వెల్లడించింది. బుధవారం తెలంగాణలో నూతనంగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు స్టాడ్లర్ రైల్ ముందుకు వచ్చింది. ఈ మేరకు మంత్రి కేటీఆర్ సమక్షంలో తెలంగాణ ప్రభుత్వంతో కంపెనీ ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. తెలంగాణలో ఉన్న మేదో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, స్టాడ్లర్ రైల్ కలిసి ఈ రైల్వే కోచ్ ఫ్యాక్టరీని స్థాపించనున్నాయి. ఈ మేరకు స్టాడ్లర్ రైల్ కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు అన్స్ గార్డ్ బ్రోక్ మెతో అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. రానున్న రెండేళ్లలో తెలంగాణలో వెయ్యి కోట్ల రూపాయలను రైల్వే కోచ్ ఫ్యాక్టరీ స్థాపన కోసం కంపెనీ పెట్టుబడిగా పెట్టనుంది. ఈ కంపెనీ ఫ్యాక్టరీ స్థాపన తర్వాత తయారుచేసే రైల్వే కోచ్‌లను కేవలం భారత దేశం కోసం మాత్రమే కాకుండా ఏషియా పసిఫిక్ రీజియన్ కోసం సైతం ఎగుమతి చేయనున్నట్లు తెలిపింది. ఫెర్రింగ్ ఫార్మా, స్టాడ్లర్ రైల్ కంపెనీలకు మంత్రి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. పెట్టుబడులకు తెలంగాణ అనుకూలంగా ఉందని.. మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు ముందుకు రావాలంటూ ఆహ్వానించారు.

## భాజపా, తెరాస కలిసి నాటకం

- వాళ్లది చీకటి బంధం
- కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి పై విచారణ జరపండి
- కృష్ణా జలాల విషయంలో రాష్ట్రానికి నష్టం జరుకుతోంది
- పార్లమెంట్‌లో తెలంగాణను అవమానించేలా మోదీ వ్యాఖ్యలు
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి
- మోదీకి రేవంత్ రాసిన బహిరంగ లేఖ



**హైదరాబాద్, మే 26(అక్షర వెలుగు):** ప్రధాని నరేంద్రమోదీ హైదరాబాద్ పర్యటన సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆయనకు బహిరంగ లేఖ రాశారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో భాజపా, తెరాస విఫలమయ్యాయని రేవంత్ విమర్శించారు. ఆ

2వ

## ఢిల్లీ వెళ్లి డ్రామాలాడటం ప్రజలు గమనిస్తున్నారు



2వ

## కాంగ్రెస్ అంటే గతం... ప్రస్తుతం ఆగమాగం

- మీ హయాంలో జిల్లా మెడికల్ కాలేజీ పెట్టాలని సోయి ఉందా?
- గీతారెడ్డి, జంగారెడ్డి కళ్లు ఉండి లేనట్లు మాట్లాడుతున్నారు
- ఆరోగ్య మంత్రి హరీశ్ రావు విమర్శలు
- అమీర్ పేట్ 50 పడకల ఆసుపత్రి సందర్శన

**హైదరాబాద్, మే 26(అక్షర వెలుగు):** కాంగ్రెస్ అంటే గతం. ప్రస్తుతం ఆగమాగం అంటూ ఆరోగ్య మంత్రి హరీశ్ రావు ఎద్దేవ చేశారు. అమీర్ పేట్ 50 పడకల ఆసుపత్రిని మంత్రి శ్రీనివాస్ యాదవ్ తో కలిసి మంత్రి



2వ



## ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌గా వినయ్ కుమార్ సక్సేనా ప్రమాణ స్వీకారం

**న్యూఢిల్లీ, మే 26(అక్షర వెలుగు):** ఢిల్లీ నూతన లెఫ్టినెంట్ గవర్నర్‌గా వినయ్ కుమార్ సక్సేనా గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇక్కడి రాజ్ నివాస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఢిల్లీ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి విపిన్ సంఘీ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, కేబినెట్ మంత్రులు, కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు,

2వ

## మోడీకి భయపడే కేసీఆర్ బెంగళూరుకు పారిపోయారు

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



**హైదరాబాద్, మే 26(అక్షర వెలుగు):** ప్రధాని మోడీ పర్యటన కోసం తాము పర్మిషన్ తీసుకున్నామని పోలీసులు అడ్డుకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్. మోడీకి వెల్‌కం చెప్పేందుకు వస్తున్న బీజేపీ కార్యకర్తలను అడ్డుకుంటే డీజీపీ ఆఫీసుకు ర్యాలీ తీస్తామన్నారు. మోడీకి భయపడే సీఎం కేసీఆర్ బెంగళూరుకు పారిపోయారని బండి

## సంపాదకీయం

### మంకీపాక్స్ విజృంభణతో కొత్తభయాలు !

కరోనా భయాలు ఇంకా తొలగిపోనే లేదు. అంతలోనే మంకీ పాక్స్ అంటూ భయాలు చుట్టుముట్టాయి. మనుషుల్లో విపరీత ప్రవర్తన కారణంఅ ఇది సోకిందన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా గతంలో ఎయిడ్స్ ఇలాగే భూతంలా విరుచుకు పడింది. ఇప్పుడు మంకీపాక్స్ కూడా విరుచుకుపడేందుకు సిద్దంగా ఉంది. ఇంతకాలం ఆఫ్రికాకే పరిమితమైన మంకీపాక్స్ వైరస్.. ఇప్పుడు యూరప్, యూకే, నార్త్ అమెరికాలోనూ విజృంభిస్తోంది. ఒకనాడు కేవలం ఆఫ్రికా ఖండానికే పరిమితం అనుకున్న మంకీ పాక్స్ వైరస్ ఇప్పుడు ప్రపంచాన్ని ఆవరించనుందన్న ఆందోళన కలుగుతోంది. కరోనా మాదిరి మహమ్మారిగా మారనుందా అన్న భయాలు కూడా లేకపోలేదు. కరోనా, ఉక్రెయిన్ సంక్షోభం, మంకీ పాక్స్ నుంచి ప్రపంచం గట్టి సవాళ్లను ఎదుర్కొంటున్నదని ప్రపంచ ఆరోగ్యసంస్థ అధిపతి టెడ్రోస్ అథనోమ్ గెబ్రియోసస్ జెనీవాలో జరిగిన సమావేశంలో చెప్పడం చూస్తుంటే మనకు మళ్లీ మరో వైరస్ బాధలు తప్పవేమో అన్న భయాలు కలుగుతున్నాయి. కేసులు తక్కువగానే నమోదు అవుతున్నప్పటికీ.. అది వ్యాపించడానికి గల కారణాలు తెలిస్తే విస్తుపోవడం ఖాయం. ఈ విజృంభణలో చాలావరకు కేసులు.. శారీరక కలయిక ద్వారానే వ్యాప్తి చెందినట్లు స్పష్టమవుతోంది. ఆఫ్రికా దేశాల్లో ఇది కనిపించినప్పటికీ ఐరోపా, అమెరికాల్లో వ్యాప్తి చెందటానికి ఉన్న సంబంధం ఇంకా తెలియలేదు. ప్రస్తుతానికి మన దేశంలో ఈ వైరస్ దాఖలాలు లేవు. సోకిన దేశాల నుంచి వచ్చిన వారి మీద నిఘా వేసి, లక్షణాలున్నవారి నుంచి రక్త నమూనాలను సేకరించా లని ఆదేశించారు. స్త్రీ-పురుషుల సంపర్కం ద్వారా మంకీ పాక్స్ వ్యాపించదని భావించిన ఈ వైరస్ ఇప్పుడు ఆ అభిప్రాయాన్ని మార్చుకొనేట్లు చేసింది. బ్రిటన్‌లో వెలువడిన కేసులలో ఎక్కువ మంది స్వలింగ, ద్విలింగ సంపర్క పురుషుల్లో కనిపించింది. ఈ మేరకు వైద్య సంస్థలు ఒక స్పష్టమైన ప్రకటన చేశాయి. ఫ్లూజ్వరం తరహా లక్షణాలు ఉండే మంకీపాక్స్ కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఉత్తర అమెరికాతో పాటు యూరప్‌లోనూ డజన్ల కొద్దీ కేసులు వెలుగు చూస్తున్నాయి. అయితే వీటిలో చాలావరకు సెక్సువల్ ట్రాన్స్‌మిషన్ ద్వారా వ్యాప్తి చెందినవే కావడం గమనార్హం. ఇదికూడా స్వలింగ సంపర్కం వల్లనే అని తేలడంతో మళ్లీ ఆందోళనలు వస్తున్నాయి. గతంలో ఎయిడ్స్ కూడా విచ్చలవిడి సెక్సు వల్ల వ్యాప్తి చెందింది. శారీరక కలయిక ద్వారానే వ్యాప్తి చెందినట్లు వైరస్ బారిపడ్డ వాళ్లను పరీక్షిస్తే స్పష్టమయ్యింది. ఈ మేరకు అమెరికా సీడీసీ ప్రకటన చేసింది. మరోవైపు యూకే ఆరోగ్య భద్రత సంస్థ కూడా దాదాపు ఇలాంటి ప్రకటనే చేసింది. గే, బైసెక్సువల్, పరస్పర పురుష శృంగారంలో పాల్గొన్న వ్యక్తుల్లోనే మంకీపాక్స్ లక్షణాలు గుర్తించినట్లు వెల్లడించింది. యూకేలో వెలుగు చూసిన మొదటి కేసు నైజీరియాతోనే ముడిపడి ఉండడం విశేషం.ఇది వివిధ పద్ధతుల్లో, రకరకాలుగా సోకే అవకాశం ఉంది. వైరస్ ఉన్న జంతువు మనిషిని కరచినా, దాని రక్తం, స్రవించిన ద్రవాలను ముట్టుకున్నా, ఈకలను తాకినా రావచ్చు. ఎలుకలు, ఉడుతలు, వైరస్ సోకిన జంతు మాంసాన్ని...సరిగా ఉడికించకుండా తిన్నా ఈ వైరస్ సోకుతుంది. సంభోగం ద్వారా కూడా సంక్రమించవచ్చు. మనుషుల్లో జ్వరం, కండరాల నొప్పి, దద్దుర్లు, గాయాలు కావటం, చలి వంటి లక్షణాలు వుంటాయి. సాధారణంగా వైరస్ సోకిన తరువాత ఐదు నుంచి 21 రోజుల్లో లక్షణాలు కనిపించ వచ్చని తేల్చారు. అయితే వ్యాధి నివృత్తి జరిగేంతవరకు అనేక అనుమానాలు, సందేహాలు వెలువడుతూనే ఉంటాయి. మశూచి, అమ్మోరు, స్ఫోటకంగా పిలిచిన వైరస్‌కు ఇది దగ్గరగా ఉంది. ప్రస్తుతానికి అలాంటి తీవ్ర హెచ్చరికలు వెలువడలేదుగానీ కరోనా నేపథ్యంలో అనేక వార్తలు భయపెడుతున్నాయి. ఇది పాక్స్ జాతికి చెందిన వైరస్‌గా కోతుల్లో గుర్తించినందున దానికి 'మంకీ పాక్స్' అని పేరు పెట్టారు. ఇది మసూచికి సంబంధించినది అయినప్పటికీ అంతటి ప్రమాదకారి కాదని కొందరు అంటున్నా, అప్పుడే నిర్ధారించలేమని మరికొందరు హెచ్చరిస్తున్నారు. వరియోలా మేజర్, వరియోలా మైనర్‌గా పిలిచిన వైరస్‌లు మశూచి కారకాలుగా గుర్తించారు. ఇది గత శతాబ్దిలో 30 కోట్ల మందిని, అంతకు ముందు మరో ఇరవై కోట్ల మందిని బలి తీసుకుందని అంచనా. పదహారవ శతాబ్దిలో బ్రిటన్‌లో దీన్ని స్మాల్ పాక్స్ అని పిలిచారు. 1980లో ప్రపంచంలో పూర్తిగా నిర్మూలించినట్లు ప్రకటించి ఈ వైరస్ ఇప్పుడు అమెరికా, రష్యాల్లోని రెండు పరిశోధనా సంస్థలలో మాత్రమే ఉంది. ఐరోపా, ఉత్తర అమెరికా, ఆసియా ఖండాల్లోని 15 దేశాల్లో మే నెల మూడో వారం వరకు అనుమానాస్పద కేసులు నమోదైనాయి. ఒక ప్రాంతంలోని జనాభాతో మరొక ప్రాంత జనాభాకు సంబంధం లేనప్పటికీ ఇన్ని చోట్ల వ్యాప్తి చెందటం ఆసక్తి కలిగిస్తున్నదని ఆఫ్రికాలోని కాంగోలో పదేళ్ల క్రితం ఈ వైరస్ మీద పరిశోధన చేసిన అమెరికా శాస్త్రవేత్త ఒకరు చెప్పారు. ఇది మసూచి సంబంధిత వైరస్ కనుక కరోనా మాదిరి వ్యాప్తి చెందదని మరో శాస్త్రవేత్త అన్నారు. ఇది సోకిన వ్యక్తులు దగ్గినపుడు అతి సమీపంలోని వారికి మాత్రమే సోకే అవకాశం ఉందన్నారు. ఇది సోకిన వారు ఎలాంటి చికిత్స లేకుండానే కొన్ని వారాల తరువాత ఎక్కువ మంది కోలుకుంటారని కూడా అంటున్నారు. ఇది ప్రాథమిక దశలో ఉన్నందున ఇప్పటికిప్పుడే నిర్ధారణగా దేన్నీ చెప్పలేమని మరిన్ని పరిశోధనలు జరగాల్సి ఉందని వైరాలజిస్టులు చెప్పారు. మసూచి రకం కనుక దానిని పూర్తిగా నిర్మూలించినందున అలాంటి లక్షణాలు కలిగిన మంకీ పాక్స్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇంతకాలం భావించారు. బలహీనంగా, రోగనిరోధకశక్తి తక్కువగా ఉండేవారిలో మంకీ పాక్స్ సోకవచ్చని భావిస్తున్నారు. కాంగోలో కనిపించిన తరువాత 39 ఏళ్లకు 2017 నుంచి నైజీరియాలో రెండు వందల నిర్ధారిత, ఐదు వందల అనుమా నాస్పద కేసులు నమోదయ్యాయి. 2003లో ఘనా నుంచి దిగుమతి చేసుకున్న ఎలుకల నుంచి అమెరికా లోని ఇల్లినాయిస్ కుక్కలకు, ఆ తరువాత 70 మంది స్థానికులకు సోకిందని తెలుస్తోంది. బ్రిటన్‌లో తొలి కేసు నైజీరియా వెళ్లి వచ్చిన పురుషుడిది కాగా తరువాత వారికి ఎలాంటి ప్రయాణ చరిత్ర లేదు. అమెరికా లోని మసాచుసెట్స్‌లో ఒకరికి నిర్ధారణైంది. అతను ఇటీవలే కెనడా వెళ్లి వచ్చినట్లు తేలింది. దాంతో 119 మిలియన్ డాలర్ల విలువగల మంకీ పాక్స్ వ్యాక్సిన్లు సరఫరా చేయాలని అమెరికా సర్కార్ కోరిందని బవేరియన్ నోర్డిక్ కంపెనీ ప్రకటించింది. మొత్తానికి తాజాగా వ్యాపిస్తున్న మంకీ పాక్స్ పాతదేనా కొత్త రకమా అన్నది ఇంకా నిర్ధారణ కాలేదు. అనేక దేశాల్లో కనిపించిన తీరును చూస్తే వేగంగా వ్యాపించే అవకాశం ఉందని చెబుతున్నారు. అందువల్ల ప్రజలు మళ్లీ అప్రమత్తంగా ఉండడమే ముఖ్యమని గుర్తించాలి.

పృధ్వీరాజ్ గోసుకొండ
ఎడిటర్

## ధాన్యం సేకరణలో ఆలస్యంతో అన్నదాతల అగచాట్లు

సకాలంలో కొనకపోవడంతో అకాల వర్షానికి నష్టాలు ● ముందస్తు ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వాలు విఫలం




**హైదరాబాద్, మే 26(అక్షర వెలుగు):** తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షానికి పలుచోట్ల ధాన్యం తడిసి ముద్దయింది. అనేక ప్రాంతాల్లో కల్లాల్లో ఆరబోసిన ధాన్యం కుప్పలు పూర్తిగా తడిసిపోయాయి. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం కారణంగా తడిసి ముద్దవ్వడంతో ఇప్పుడు కొనుగోళ్లకు మళ్లీ ఆందోళన చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. సీజన్ వచ్చి దాదాపు నెల రోజులుకావస్తున్నా కొనుగోళ్ల పంచాయితీ జరుగుతోందే తప్ప ధాన్య కాంటాల కెక్కడం లేద. రకరకాల కారణాలతో కొర్రీలుపెడుతున్న మార్కెట్ అధికారులు, తడిసిన ధాన్యం వైపు చూడడం లేదు. కనీసం ధాన్యం తేమగా ఉన్నా తీసుకోవడం లేదు. వాతావరణంలో మార్పులతో ధాన్యం తేమ ఎక్కుతోంది. పొడి ధాన్యం కోసం ఆరబోస్తే తడిసిపోయింది. పలుచోట్ల ధాన్యం కొట్టుకు పోయి. నానా రకాలుగా తంటాలు పడుతున్నరైతులను ఆదుకునేలా కార్యాచరణ చేయకుండా నేతలు రాజకీయాలు చేస్తున్నారు. కొనుగోళ్లలో ఆలస్యం చేస్తున్న అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ ధాన్యం తడిసిపోయిందని వారు ఆరోపిస్తున్నారు. సకాలంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదు. అందువల్లే ఈ దుస్థితి ఏర్పడింది. తమకు న్యాయం చేయాలంటూ రోడ్డు ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాధానం ఇచ్చుకోవాలి. పరస్పర విమర్శలు,ఆందోళనలతో రైతులను మోసం చేసే యత్నాలను కట్టిపెట్టాలి. ఇకపోతే తెలంగాణలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగింది. పంటల ఉత్పత్తిలో దేశంలోనే రెండోస్థానంలో నిలిచింది. వరిధాన్యం ఉత్పత్తితో దేశానికే ధాన్యాగారంగా మారింది. ఆహారపంటల ఉత్పత్తిలో దేశంలో పంజాబ్ తర్వాత తెలంగాణ నిలిచిందని కేంద్రం కూడా ఒప్పుకుంది. అయితే ఆహారధాన్యాల ఉత్పత్తిలో రైతులు పడుతున్న కష్టాలను ప్రభుత్వాలు ఏనాడూ గుర్తించడం లేదు. ఇకపోతే స్థాయికి మించి ఉత్పత్తి జరిగినప్పుడు వాటినేం చేయాలన్నది కేంద్రమే ఆలోచించాలి. వరిధాన్యాన్నే తీసుకుంటే.. దక్షిణాది రాష్ట్రాల్లోనే బియ్యాన్ని ఆహారంగా ఎక్కువగా తీసుకుంటారు. ఉత్తర భారతంలో గోధుమ ప్రధాన ఆహారం. దేశీయ అవసరాలకు మించి వరిధాన్యం ఉత్పత్తి అయినప్పుడు ఆ ధాన్యాన్ని ఎగుమతి చేయటం ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలి. అనేక దేశాలు అన్నం కోసం అల్లాడుతున్నాయి. మనదేశంలో కూడా చాలామందికి నేటికీ తిండిగింజలకు నోచుకోవడం లేదు. వరిధాన్యం ఉపయోగించుకునేందుకు వ్యవసాయా ధారిత పరిశ్రమలు నెలకొల్పాలి. ఇవేవీ చేయకుండానే ఇప్పటికే నిల్వలు పేరుకుపోయాయని, అవసరాని కన్నా ఉత్పత్తి ఎక్కువ ఉంటే తామేమీ చేయలేమని చేతులెత్తేయటం బాధ్యతారాహిత్యమే కాగలదు. ధాన్యం సేకరణలో విస్పష్ట విదానం ఉండాలి. తెలంగాణ, ఇప్పుడిప్పుడే కష్టాల నుంచి గ్టటెక్కుతున్నది. గతంలో 40 లక్షల ఎకరాలకు మించని సాగు భూమి, నేడు కోటి 20 లక్షల ఎకరాలకు చేరుకున్నది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో ప్రధాన పంట అయిన వరి దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చింది. రాష్ట్ర అవసరాలనే తీసుకుంటే ఒక పంటలో వచ్చే ధాన్యమే సరిపోతుంది. మిగతా ధాన్యాన్ని కొనాల్సిన బాధ్యత కేంద్రానిదే కాగలదు. ధాన్యం కొనుగోళ్లలో ఉన్న తిరకాసును పక్కన పెట్టాలి. కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలు తీవ్ర ఘర్షణపూరితంగా మారకుండా చూసుకోవాలి.

## కాంగ్రెస్ అంటే గతం... ప్రస్తుతం ఆగమాగం




(మొదటి పేజీ తరువాయి) హరీశ్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గీతారెడ్డి, జంగారెడ్డి కళ్లు ఉండి లేనట్లు మాట్లాడుతున్నారని మండి పడ్డారు. వాళ్ల హయాంలో నేను రాను బిడ్డో సర్కారు దావాఖానా అని పాడేవారు. ఇప్పుడు సర్కారు ఆసుపత్రికే పోతా అని అంటున్నారని ఎద్దేవ చేశారు. గీతారెడ్డి డాక్టర్ అయ్యు ఉండి ఇలా మాట్లాడటం తగదని మండిపడ్డారు. సంగారెడ్డి ఆసుపత్రి జగ్గారెడ్డి వెళ్లి అభినందించారని అన్నారు. సంగారెడ్డి మెడికల్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మీ పక్కనే ఉన్నారు అడగండని తెలిపారు. సీఎం.. గాంధీ ఆసుపత్రి తిరిగి రోగులకు ధైర్యం నింపారని అన్నారు. ఉస్మానియ వెళ్లి 200 కోట్లు విడుదల చేశారని గుర్తు చేశారు. కానీ.. కొందరు కోర్టుకు వెళ్లారని తెలిపారు. డిల్లీ ఆసుపత్రి వెళ్తే విమర్శించారు. మంచి ఎక్కడ ఉన్నా తీసుకుంటామని మంత్రి హరీశ్ రావ్ అన్నారు. మీ హయాంలో జిల్లా మెడికల్ కాలేజీ పెట్టాలని సోయి ఉందా? అంటూ ప్రశ్నించారు. 70 ఏళ్లల్లో 3 మెడికల్ కాలేజీలు ఉంటే, 7 ఏళ్లలో 33 కాలేజీలు ఏర్పాటు చేశామని తెలిపారు. కాలేజీలు పెడితే ఎందుకు పిల్లలు ఉక్రెయిన్, చైనా వెళ్ళాల్సి వచ్చిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ అంటే ఏసీ కార్లలో ఉంటారు..మేము బస్తీల్లో ఉంటామని హరీశ్ రావ్ అన్నారు. ఒక లీడర్ కు మరొక లీడర్ కు మాటలకు పొంతన ఉండదని విమర్శించారు. కాంగ్రెస్ మాటల పార్టీ, చేతల పార్టీ అంటూ మండిపడ్డారు. నాడు వానాకాలంలో ఏజెన్సీలు మంచం పట్టెవి ఇప్పుడు ఉన్నాయా.. అంటూ ప్రశ్నించారు. మీ జహీరాబాద్ ఆసుపత్రి చూడు.. ఏమేమెం చేశామో అంటూ మంత్రి హరీశ్ రావ్ చురుకలంటించారు. కాంగ్రెస్ నాయకులకు సర్కారు దవాఖానలో విమర్శించే హక్కు లేదని మండిపడ్డారు. 2014 లో 17000 పడకలు, 27 వేల పడకలు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఇది కాదా అభివృద్ధి. మీ పాలన కంటే ఆసుపత్రులు బాగు చేశామని పేర్కొన్నారు. 15 లక్షల కాన్పులు చేసామని, 1500 కోట్లు అదనంగా చేశామని అన్నారు. కోఠిలో 50 లక్షల మందికి కళ్ళ పరీక్ష చేశామని గుర్తు చేశారు. 2 నుండి 5 లక్షలకు పెంచామని, 3.60 లక్షల మంది సేవలు పొందారని, 850 కోట్లు ఖర్చు పెట్టామని మంత్రి హరీశ్ రావ్ అన్నారు. లిస్ట్ పంపిస్తా వెళ్లి అడగండి. రండి సర్కార్ దావాఖాలను ఎలా ఉన్నాయో చూడండంటూ తెలిపారు. మేము రోజూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉంటున్నాం. కళ్ళు ఉండి చూడలేని కబోధిల్లా ఉంది మీ వ్యవహారమంటూ.. మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం, నీటి అయోగ చెప్పయి. మనం దేశంలో మూడో స్థానంలో ఉన్నామని అంటూ గుర్తు చేశారు. ఏం.ఎం.ఆర్ గణనీయంగా తగ్గింది 56 కి తగ్గించాం.. తమిళనాడును దాటామని అన్నారు. ఒక్క సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కట్టాలని ఆలోచన ఉందా ? అంటూ ప్రశ్నించారు. నాలుగు టిమ్స్ ఆసుపత్రులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. హైదరబాద్ లోనే 6000 సూపర్ స్పెషాలిటీ పడకలు రాబోతున్నాయని ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావ్ అన్నారు.

## దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌గా వినయ్ కుమార్ సక్సేనా ప్రమాణ స్వీకారం

(మొదటి పేజీ తరువాయి) ఉన్నతాధికారులు ఈ వేడుకలకు హాజరయ్యారు. గతంలో ఇక్కడ లెఫ్టినెంట్ గవర్నర్‌గా విధులు నిర్వహించిన అనిల్ బైజల్ వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేయగా.. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ దానిని ఆమోదించిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో మే 23న కొత్త ఎల్జీగా సక్సేనాను కేంద్రం నియమించింది. 1958 మార్చి 23న జన్మించిన వినయ్ కుమార్ సక్సేనా.. కాన్పూర్ యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించారు. రాజస్థాన్‌లోని జేకే గ్రూప్ సంస్థలో అసిస్టెంట్ ఆఫీసర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించారు. గుజరాత్‌లోని ప్రతిపాదిత పోర్ట్ ప్రాజెక్ట్ పనులను పర్యవేక్షించేందుకు గాను 1995లో జనరల్ మేనేజర్‌గా పదోన్నతి పొందారు. ఆ తర్వాత సీఈఓగా బాధ్యతలు చేపట్టి, ధోలేర పోర్టు ప్రాజెక్ట్ డైరెక్టర్ స్థాయికి ఎదిగారు. అనంతరం భారత ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ ఛైర్మన్‌గా వ్యవహరించారు. భారత అమృతోత్సవాల నిర్వహణకు గతేడాది మార్చిలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాతీయ కమిటీ సభ్యుల్లో సక్సేనా ఒకరు.

## కరోనా సమయంలో భారత్ సత్తా చాటింది



- ఇండియా అంటే బిజినెస్ అన్న స్థాయికి వచ్చాం
- భారత యువత ప్రపంచానికి నాయకత్వం వహిస్తోంది
- ఐఎస్‌బిలో చదివిన వారు విదేశాల్లో ఉన్నత పదవుల్లో ఉన్నారు
- యువత తమ శక్తిసామర్థ్యాలను దేశం కోసం ఉపయోగించాలి
- యువత కోసం ఎన్నో సంస్కరణలు చేపట్టాం
- ఐఎస్‌బి 29వ వార్షికోత్సవంలో ప్రధాని మోడీ ప్రసంగం

**హైదరాబాద్, మే 26(అక్షర వెలుగు):** కరోనా సమయంలో దేశం తన శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చూపిందని ప్రధాని మోడీ అన్నారు. భారత్‌కు రికార్డుస్థాయిలో విదేశీ పెట్టుబడులు వస్తున్నాయి. నేడు ఇండియా అంటే బిజినెస్ అనేలా పరిస్థితి ఉంది. భారత యువత ప్రపంచానికి నాయకత్వం వహిస్తోంది. మనం చెప్పే పరిష్కారాలను ప్రపంచం అంతా అమలు చేస్తోంది. యువత కోసమే దేశంలో ఎన్నో సంస్కరణలు చేస్తున్నామని అన్నపారు. ఐఎస్‌బీఒక మైలురాయిని దాటిందని ప్రధాని మోదీ కొనియాడారు. ఐఎస్‌బీ విద్యార్థులు దేశానికి గర్వకారణమని ప్రశంసలు కురిపించారు. 20 ఏళ్ల వసంతాలను ఐఎస్‌బీ పూర్తి జరుపుకుంటోందని, 2001లో నాటి ప్రధాని వాజ్‌పేయ్ ఐఎస్‌బీని ప్రారంభించారని తెలిపారు. నేడు ఆసియాలోనే ఐఎస్‌బీ టాప్ బిజినెస్ స్కూల్ అని మోదీ పొగడ్తలు కురిపించారు. ఐఎస్‌బీ 20వ వార్షికోత్సవంలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ ఐఎస్‌బీ నుంచి ఇప్పటివరకు 50 వేల మంది బయటకు వెళ్లారని తెలిపారు. ఐఎస్‌బీలో చదివిన వారు విదేశాల్లో ఉన్నత హోదాల్లో ఉన్నారని చెప్పారు. అనేక స్టార్టప్‌లను ప్రారంభించారని, దేశానికి ఐఎస్‌బీ గర్వకారణమన్నారు. వచ్చే 25 ఏళ్లకు రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామని మోదీ ప్రకటించారు. జీ20 దేశాల్లో భారత్ అతివేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇంటర్నెట్ వాడకంలో భారత్ రెండో స్థానంలో ఉంది. ప్రపంచంలో 3వ అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థ దేశంలో ఉందన్నారు. యువతతో కలిసి పనిచేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. రిఫామ్, పెర్ఫామ్, ట్రాన్స్‌ఫామ్ అందరికీ ముఖ్యం. దేశ పరిపాలన వ్యవస్థలో ఎన్నో మార్పులు తెచ్చాం. స్మార్ట్‌ఫోన్ల వినియోగంలో దేశం మొదటి స్థానంలో ఉంది. మీ వ్యక్తిగత లక్ష్యాలను దేశ లక్ష్యాలతో జోడించండి. మీ కార్యక్రమాలు దేశానికి ఎలా ఉపయోగపడతాయో ఆలోచించండని మోదీ పేర్కొన్నారు. మన దేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద కన్జ్యూమర్ మార్కెట్. నాకు మీ మీద నమ్మకం ఉంది. మీకు మీపై నమ్మకం ఉందా. మన విధానాలు, నిర్ణయాలను ప్రపంచం మొత్తం అధ్యయనం చేసే పరిస్థితులు వచ్చాయి. మీ వ్యక్తిగత లక్ష్యాలను దేశ లక్ష్యాలతో జోడించండి. మీరు చేపట్టబోయే కార్యక్రమాలు దేశానికి ఎలా ఉపయో గపడతాయో ఆలోచించండని ప్రధాని సూచించారు. దేశ పరిపాలన వ్యవస్థలో ఎన్నో మార్పులు తెచ్చాం. యువత కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొస్తున్నాం. కరోనా సమయంలో భారత్ శక్తి సామర్థ్యాలు ప్రపంచానికి తెలిశాయి. చరిత్ర ఎన్నడూ లేని విధంగా దేశానికి ఎఫ్‌డీఐలు వచ్చాయి. ఇప్పుడు ఇండియా అంటేనే బిజినెస్ అని అన్నారు. భారత యువత ప్రపంచానికి నాయకత్వం వహిస్తోంది. మా ప్రభుత్వం దేశ యువతకు అండగా నిలబడుతోంది. రాజకీయ అస్థిరత వల్ల మూడు దశాబ్దాలుగా దేశం పాలసీ నిర్ణయాలు తీసుకోలేకపోయింది. 8 ఏళ్లుగా నిరాటకంగా సంస్కరణలు చేపడుతున్నాం. దేశంలో 8 ఏళ్లుగా మెడికల్ కాలేజీల సంఖ్య పెంచుకున్నాం. వైద్య రంగంలో ఎన్నో సంస్కరణలు అమలు చేశామన్నారు.. కరోనా వ్యాక్సిన్‌ను కూడా దేశీయంగా అభివృద్ధి చేసుకున్నాం. భారత ఉత్పత్తులకు ఇతర దేశాల్లో మంచి డిమాండ్ ఉంది. కరోనా సమయంలో పీపీఈ కిట్ తయారీ కంపెనీలు దేశంలో లేవు. ఇప్పుడు పీపీఈ కిట్లు తయారు చేసే కంపెనీలు 1100 ఉన్నాయని మోదీ అన్నారు.ఈ సందర్భంగా ఐఎస్‌బీ 20వ వార్షికోత్సవ చిహ్నాన్ని ప్రధాని మోదీ ఆవిష్కరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పతకాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## హైదరాబాద్ పర్యటనలో ప్రధాని మోదీ



(మొదటి పేజీ తరువాయి) ''కుటుంబ పార్టీలు కేవలం వారి సొంత అభివృద్ధి కోసమే ఆలోచిస్తాయి. పేదల ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోవు. కేవలం ఒక్క కుటుంబమే అధికారంలో ఎలా ఉండాలి? ప్రజలను ఎలా దోచుకోవాలి? అనే దానిపైనే వారి దృష్టి ఉంటుంది. అంతేతప్ప ప్రజల అభివృద్ధి గురించి అస్సలు ఆలోచించరు. ఇలాంటి కుటుంబ పార్టీలను తరిమిస్తేనే రాష్ట్రం, దేశం బాగుపడుతుంది. కేంద్ర పథకాల పేరు మార్చి తెలంగాణ ప్రజలను ఏమారుస్తున్నారు. '' అని ప్రధాని మోదీ అన్నారు. తెలంగాణలో బీజేపీ కార్యకర్తలపై దాడులు పెరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ముగ్గురు కార్యకర్తలు ప్రాణత్యాగం చేశారని తెలిపారు. తాము పారిపోయే వారం కాదని.. పోరాడేవారమని స్పష్టం చేశారు. కంప్యూటర్ యుగంలోనూ కొందరు మూఢమ్మకాలను పాటిస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి వారు తెలంగాణకు న్యాయం చేయలేరని విమర్శించారు ప్రధాని మోదీ. కాగా, బేగంపేటలో ప్రధాని నరేంద్ర మోదీకి బీజేపీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యేలు రాజాసింగ్, రఘునందన్ రావు, ఈటల రాజేందర్, లక్ష్మణ్, రాంచంద్రరావు, విజయశాంతి, వివేక్ తదితరులు పాల్గొన్నారు. బేగంపేటలో సభ ముగిసిన అనంతరం.. ప్రత్యేక హెలికాప్టర్‌లో గచ్చిబౌలికి వెళ్లారు ప్రధాని మోదీ. అక్కడి నుంచి రోడ్డుమార్గంలో ఐఎస్బీకి ప్రాంగణానికి



చేరుకున్నారు. అనంతరం ఐఎస్బీ వార్షికోత్సవ, స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు బేగంపేట విమానాశ్రయంలో ప్రధానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, గవర్నర్ తమిళిసై, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఆ పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ తదితరులు ఘనస్వాగతం పలికారు. ప్రధాని రాక సందర్భంగా బేగంపేటలో భాజపా నేతలు స్వాగత సభ ఏర్పాటు చేశారు. మోదీ రాక సందర్భంగా నగరంలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు.

## దిల్లీ వెళ్లి డ్రామాలాడటం ప్రజలు గమనిస్తున్నారు

- రాష్ట్రంలో అన్నివిధాలుగా సంక్షోభం
- రైతు రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న భట్టి

**వైరా, మే 26(అక్షర వెలుగు):** ధాన్యం కొనలేని కేసీఆర్.. దిల్లీ వెళ్లి డ్రామాలాడటాన్ని ప్రజలంతా గమనిస్తున్నారన్నారని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క మండి పడ్డారు. ఖమ్మంజిల్లా వైరా మండలం రెబ్బవరం గ్రామంలో నిర్వహించిన రైతు రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న భట్టి విక్రమార్క టీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రుణమాఫీ చేయకపోవడంతో రూ.లక్ష రుణం తీసుకున్న రైతులు.. ఇవాళ బ్యాంకులకు రెండున్నర రెట్లకుపైగా బకాయిపడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్నివిధాలుగా సంక్షోభంలో ఉన్న రైతుల్లో మానసిక, మనోధైర్యాన్ని నింపేందుకే జాతీయ కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ వరంగల్ డిక్లరేషన ప్రకటించారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే వరంగల్ డిక్లరేషనను తూచా తప్పకుండా

(మొదటి పేజీ తరువాయి) అమలుచేస్తామని ప్రకటించారు. రూ.2లక్షల రుణమాఫీ ఏకకాలంలో అమలుచేస్తామని స్పష్టం చేశారు. గత కాంగ్రెస్ హయాంలో దేశవ్యాప్తంగా రూ.70వేల కోట్ల రుణాలను మాఫీ చేసిన చరిత్ర ఉందని గుర్తుచేశారు. వరంగల్ డిక్లరేషన మొత్తాన్ని భట్టి విక్రమార్క వివరించారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లలో జాప్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వాలు దళితులు, బలహీనవర్గాల వారికి పంపిణీ చేసిన అసైన్డ్ మెంట్ భూముల్లో ఒక్క ఇంచి భూమైనా టీఆర్ఎస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం లాక్కొంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అసైన్డ్ భూములపై సంపూర్ణ హక్కు కల్పిస్తామని ప్రకటించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రుణమాఫీ చేయకపోవడంతో రూ.లక్ష రుణం తీసుకున్న రైతులు.. ఇవాళ బ్యాంకులకు రెండున్నర రెట్లకు పైగా బకాయి పడ్డారని తెలిపారు. ధాన్యం కొనలేని కేసీఆర్.. దిల్లీ వెళ్లి డ్రామాలాడటాన్ని ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. గిట్టుబాటు ధర ఇచ్చి పెట్టుబడి కి 15 వేలు ఎకరనికి అందించడం జరుగుతుందని తెలిపారు. భూమి లేని రైతులకు అండగా ఊంటామన్నారు భట్టి. ధరలు పెంచి రైతుల జీవితాలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను మోసం చేశారన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తర్వాత క్వింటాల్ ధాన్యానికి 2500 ఇస్తామన్నారు.ఇతర పంటలకు మద్దతు ధర ఇస్తామని తెలిపారు. రైతు కోసం కాంగ్రెస్ ఎప్పుడు అండగా ఉంటుందని, రైతు భయపడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. విత్తన చట్టం తీసుకుని వచ్చి నకిలీ విత్తనాలు నిర్మూలన చేస్తామన్నారు. రైతుల కోసం కమిషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన భూములు ఇప్పటి ప్రభుత్వం లాక్కుంటుందని మండిపడ్డారు. దళిత బంద్ రాష్ట్ర వ్యాప్తంగా ఇవ్వాలి అని అన్నామన్నారు. ధరణి పోర్టల్ ను పూర్తిగా మారుస్తామని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఈ సందర్భంగా తెలిపారు.

## రైతాంగ సమస్యలతో మరణించిన తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం బీమాతో పాటు ఆరు లక్షల రూపాయల పరిహారం అందించాలి

**కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**




**కరీంనగర్, మే 26 (అక్షర వెలుగు):** నేడు 26/05 జిల్లా కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి గారు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పలువురు ముఖ్య నాయకులతో కలిసి పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా పలు రైతాంగ సమస్యల గురించి ప్రభుత్వానికి తెలియపరుస్తూ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ..నేటికీ ఐకెపి సెంటర్లలో పోసిన వడ్ల కుప్పలు, ఎక్కడ చూసినా అలాగే ఉంటున్నాయి, తూకం అయిన మరియు బస్తాలలో నింపి ధాన్యాన్ని అధికారులు ట్రాన్స్ పోర్ట్ చేయడం లేదు, తూకంలో మోసం చేయడం, అదేవిధంగా ఒక బస్తా కు అధికంగా రెండు కిలోలు మరియు క్వింటాలుకు దాదాపు ఐదు నుండి ఎనిమిది కేజీల వరకు అధికంగా తూకం వేస్తున్నారు. అధికారులు ఎవరూ కూడా వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించడం లేదు పైగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతాంగ సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తుంటే వారిని కూడా అధికార పార్టీ నేతలు విమర్శిస్తున్నారు, తడిసిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొంటామన్న ప్రభుత్వం నేడు రైతులను పట్టించుకోవడం లేదు. తేమ మిషన్లో కూడా 15 రోజులు ఆరబెట్టిన ధాన్యాన్ని 25 నుండి 30 శాతం మేర తేమ చూపిస్తున్నాయి, ఈ విధంగా తేమ విషయంలో కూడా మోసం జరుగుతుంది. అదేవిధంగా రైతుకు ఐకేపీ సెంటర్లలో టార్పాలిన్ కవర్లు ప్రభుత్వం తప్పకుండా అందించాల్సి ఉండగా, ప్రభుత్వం కానీ అధికారులు కానీ ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు. వడ్లు కొన్న తర్వాత వారం రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తా మన్న ప్రభుత్వం, సరైన సమయంలో రైతులకు డబ్బులు అందేలా చర్యలు తీసుకోవడం లేదు.ఈ జిల్లాలో దాదాపు చొప్పదండి, మానకొండూరు ప్రాంతాలలో 6500 బస్తాలు తూకం జరిగిపోయి తరలించడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, వాటిని తరలించడంలో అధికారులు శ్రద్ధ చూపడం లేదు, అకాల వర్షాల వల్ల ఈ ధాన్యం చేతికి అందకుండా పోతే దానికి ఎవరు బాధ్యత వహిస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రైస్ మిల్ వారు కావాలనే ధాన్యం లోడ్ లారీలను, అన్ లోడ్ చేయడం లేదు, ఈ విధంగా రైతులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నప్పటికీ జిల్లాకు చెందిన పౌరసరఫరాల శాఖ మంత్రి చోద్యం చూస్తున్నారు. గుడిసె సిద్ధరాములు అనే రైతు (45) అధికారుల వద్ద కొనుగోలు జాప్యం వల్ల పది రోజులుగా తన వడ్ల కుప్ప పై పడుకుంటూ, ఆవేదనకు మానసిక క్షోభకు గురై నిన్న రాత్రి అదే వడ్ల కుప్ప పై మరణించడం జరిగింది. పంజాబ్ రైతులకు మూడు లక్షల రూపాయల పరిహారం అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణలో రైతాంగ సమస్యలతో మరణించిన రైతులకు బీమా తో పాటు ఆరు లక్షల రూపాయల పరిహారం అందించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మడుపు మోహన్, నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైద్యుల అంజన్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 4687.92 కోట్లతో 2022-23

## ఆర్థిక సంవత్సరానికి వార్షిక రుణ ప్రణాళిక

వ్యవసాయ, మార్కెటింగ్ , టర్మ్ లోన్స్ రంగాలకు 3255.61 కోట్లు



సూక్ష్మ , చిన్న, మధ్య తరగతి సంస్థలకు 992.50 కోట్లు

విద్యా రుణాలు 27 కోట్లు

హౌసింగ్ లోన్స్ 129.15 కోట్లు

ప్రాధాన్యత రంగాలకు 4423.92 కోట్లు

ప్రాధాన్యతలేని రంగాలకు 264.00 కోట్లు జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్

**కరీంనగర్, మే 26 (అక్షర వెలుగు):** 2022 - 23 ఆర్థిక సంవత్సరానికి కోట్లతో 4687.92 కోట్లుతో వార్షిక రుణ ప్రణాళిక ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జరిగిన డి సి సి/ డి ఎల్ ఆర్ సి సమావేశంలో కలెక్టర్ పాల్గొని 2022బ23 వార్షిక రుణ ప్రణాళిక ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రుణ ప్రణాళికలో ప్రాధాన్యత రంగాలైన వ్యవసాయం వాణిజ్యం, విద్య,గృహ రుణాలు మౌలిక సదుపాయాలు పునరుత్పాదక రంగాలకు 4423.92 కోట్లు, ప్రాధాన్యత లేని రంగాలకు264 కోట్లు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా వార్షిక రుణ ప్రణాళిక లో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, పంటల సాగుకు అవసరమైన పెట్టుబడుల కోసం రుణాలు ఎంతగానో ఉపయోగపడతాయని పంట ఉత్పత్తి, నిర్వహణ, మార్కెటింగ్ కోసం 204641 మంది రైతులకు2193.54 కోట్ల మేరకు రుణాలు ఇవ్వనున్నట్లు, వ్యవసాయానికి టర్మ్ లోన్ కింద 15511 మందికి 327.31 కోట్లు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది అన్నారు. వ్యవసాయం తోపాటు అనుబంధ రంగాలకు సంబంధించి 9558 రైతులకురూ.188.60 కోట్ల రూపాయలు, వ్యవసాయ రంగంలో మౌలిక సదుపాయాల కల్పనకు 972 మంది రైతులకు74.35 కోట్లు, వ్యవసాయ టర్మ్ రుణాలకు 3372 రైతులకు471.81 కోట్ల రూపాయలు, సూక్ష్మ సంస్థలకు18063 యూనిట్లకు 361.25 కోట్లు, చిన్న సంస్థలకు 13273 యూనిట్స్ కు 597.50 కోట్లు, మధ్యతరగతి సంస్థలకు 101 యూనిట్లకు 33.75 కోట్లు రుణాలు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. విద్యారుణాలు కింద553 మందికి 27 కోట్లు, గృహ రుణాల కింద 1299 మందికి129.15 కోట్లు, సామాజిక మౌలిక సదుపాయాల కోసం 418 యూనిట్లకు16.50 కోట్లు, పునరుత్పాదక శక్తి క్రింద173 యూనిట్లకు 3.16 కోట్లు ఇతర ప్రాధాన్యతా లేని రంగాలకు 4423 మందికి 264 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. ఆయా రంగాలకు కేటాయించిన రుణాలు త్వరితగతిన మంజూరు చేయాలని బ్యాంకర్లకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో లీడ్ డిస్టిక్ మేమేనేజర్ టీవీ సీతా రామాంజనేయులు, నాబార్డ్ ఏజీఎం పి. అనంత్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీలత, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీందర్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి మనోహర్ రావు, బ్యాంకర్స్, తదితరులు పాల్గొన్నారు.

# దేశం మార్పు కోరుకుంటోంది



మార్పు తథ్యం అన్న సిఎం కెసిఆర్

దేశంలో జరగాల్సిన అభివృద్ధి జరగలేదు

మాజీప్రధాని దేవేవగౌడ,కుమారస్వామిలతో భేటీ

తాజా రాజకీయాలపై సమగ్రంగా చర్చ

**బెంగళూరు, మే 26 (అక్షర వెలుగు):** కేంద్రంలో మార్పు తథ్యమని సీఎం కేసీఆర్ పునరుద్ఘాటించారు. ఈ మార్పును ఎవ్వరూ అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు. రెండు మూడు నెలల తర్వాత సంచలన వార్త వింటారని సీఎం కేసీఆర్ ప్రకటించారు. బెంగళూరు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్.. మాజీ ప్రధాని దేవెగౌడ, కర్ణాటక మాజీ సీఎం కుమార స్వామితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా దేశంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులతో పాటు రాజకీయ అంశాలపై అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశం ముగిసిన తర్వాత సీఎం కేసీఆర్.. మాజీ సీఎం కుమారస్వామితో కలిసి విలేకరులతో మాట్లాడారు. దేశం మార్పు కోరుకుంటోందని, మార్పు తథ్యమని కెసిఆర్ అన్నారు. ఇప్పటికే ఎందరో ప్రధానులు దేశాన్ని పరిపాలించారని, ఎన్నో ప్రభుత్వాలు రాజ్యాన్ని ఏలాయని.. అయినా.. దేశ పరిస్థితి ఏమాత్రం మారలేదని ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అన్నారు. ఇన్ని సంవత్సరాలు గడచినా? ఎక్కడ వేసిన గొంగలి అక్కడే వుండిపోయిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. భారత్ కంటే తక్కువ జీడీపీ వున్న చైనా ఇప్పుడు ఆర్థికంగా ప్రపంచాన్ని శాసిస్తోందన్నారు. మోదీ ప్రభుత్వం మాత్రం 5 ట్రిలియన్ డాలర్ల బిజినెస్ అంటూ ప్రచారం చేస్తోందని, ఇది దేశానికే అవమానమని అన్నారు. నిజంగా మనసు పెట్టి అభివృద్ధి చేస్తే.. అమెరికా కంటే ఆర్థికంగా మనమే ఫస్ట్ ప్లేస్‌లో వుంటామని కేసీఆర్ ప్రకటించారు. ప్రస్తుతం దేశంలో స్వతంత్ర భారత అమృతోత్సవాలను జరుపుకుంటున్నామని, అయినా? కరెంట్ కోసం, మంచినీళ్ల కోసం, సాగు నీటి కోసం ఇంకా అల్లల్లాడుతూనే వుందని సీఎం కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో ఎవరి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పడుతుంది అన్నది ఇక్కడ ప్రధానం కాదని, ఒక ఉజ్వల భారతం కోసం శ్రమించాల్సిన అవసరం వుందని నొక్కి చెప్పారు. దేశంలోని ఏ వర్గం కూడా మోదీ పాలనతో సంతోషంగా లేదని సీఎం కేసీఆర్ విమర్శించారు. రోజురోజుకీ పరిస్థితి దిగజారి పోతోందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. కుమారస్వామి మీడియాతో మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయ ఫ్రంట్‌ను ఏర్పాటు చేసేందుకు తెలంగాణ సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నట్లు కుమారస్వామి తెలిపారు. కన్నడ భాషలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యామ్నాయ ఫ్రంట్ కోసం అనేక మంది నేతలతో కేసీఆర్ భేటీ అవుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తున్నట్లు కర్నాటక మాజీ సీఎం అన్నారు. దేశాన్ని రక్షించుకోవాలన్న ఉద్దేశంతో కేసీఆర్ కొత్త ఫ్రంట్‌కు ప్రయత్నిస్తున్నట్లు కుమారస్వామి చెప్పారు. దేశ ప్రయోజనాల కోసం మార్పు అవసరం అని, పేద ప్రజల కోసం కూడా మార్పు కావాలని కేసీఆర్ కాంక్షిస్తున్నారని హెచ్‌డీ కుమారస్వామి తెలిపారు. అంతకుముందు బెంగళూరు పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్.. మాజీ ప్రధాని దేవెగౌడ, కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామితో కలిసి లంచ్ చేశారు. గురువారం మధ్యాహ్నం బెంగళూరు చేరుకున్న కేసీఆర్.. నేరుగా దేవెగౌడ నివాసానికి వెళ్లారు. కేసీఆర్ వెంట రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్, ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, జీవన్ రెడ్డి ఉన్నారు. లంచ్ అనంతరం ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిణామాలు, జాతీయ రాజకీయాలు, రాష్ట్రాల విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంతో పాటు భవిష్యత్ కార్యాచరణపై దేవెగౌడ, కుమారస్వామితో కేసీఆర్ చర్చించారు. త్వరలో జరగనున్న రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికలు అంశాన్ని కూడా చర్చించినట్లు తెలుస్తోంది. కేసీఆర్ పర్యటన సందర్భంగా బెంగళూరులో కటౌట్‌తో ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. దేశ్‌కి నేత అంటూ ప్లెక్సీలు వెలిశాయి.

## బండి సంజయ్..ఒకసారి రామాయణం చదువు

రాముడు అందరి మేలు కోరాడు..స్వలాభం.. స్వార్థం లేని రాజ్యాన్ని స్థాపించాడు..

రామ రాజ్యంలో..ఏనాడు ప్రజలను విభజించి పాలించలేదు

నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, మే 26 (అక్షర వెలుగు):** శ్రీరాముడు జగదానంద కారకుడనీ, శ్రీరాముడు పుత్రుడిగా, సోదరుడిగా, స్నేహితుడిగా, పాలకుడిగా ప్రజల మెప్పు పొందారని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నిన్న కరీంనగర్ లో ఎం పి బండి సంజయ్ మాట్లాడిన మాటలకు శ్రీరాముని పాలనకు పొంతన లేదన్నారు,శ్రీరాముణ్ణి త్యాగరాజు జగదానంద కారకా.. జయ జానకీ ప్రాణ నాయకా.. అని కీర్తించాడన్నారు,శ్రీరాముడు ఎల్లప్పుడూ ప్రజలు ఆనందంగా,సుభిక్షంగా ఉండాలని కోరుకున్నాడు తప్ప, ప్రజలను విభజించి పాలించాలని ఎప్పుడూ కోరుకోలేదన్నారు,అందుకే బండి సంజయ్ కుమార్ నీవు రామరాజ్యం అంటే ఏమిటో రామరాజ్యంలో ప్రజలు ఏవిధమైన పాలన పొందారో తెలుసుకుంటే మంచిదనీ కోమటిరెడ్డి హితవు పలికారు. ప్రతి ఒక్కరూ పరమత సహనం పాటించాలని, ఒకరి ధర్మంపై మరొకరు విద్వేష పూరితంగా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.

## వార్డు అభివృద్దే ప్రధాన ధ్యేయం..

నందికొండ మున్సిపాలిటీ మూడో వార్డు కౌన్సిలర్ నాగ శిరీష మోహన్ నాయక్



**నాగార్జునసాగర్, మే 26(అక్షర వెలుగు):** వార్డు అభివృద్దే ప్రధాన ధ్యేయంగా పని చేస్తానని నందికొండ మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ నాగ శిరీష మోహన్ నాయక్ తెలిపారు. గురువారం ఆమె 3వ వార్డు లో హరితహారంలో నాటిన మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీటిని పోశారు. అనంతరం మాట్లాడుతూ.. ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా నివాసితులకు నామ మాత్రపు రేట్లకు ఇండ్లు,125 గజాలలో ఉన్న ఇండ్లను నివాసితులకు ఉచితంగా ,పక్కా రోడ్ల నిర్మాణంతో పాటు మంచి నీటి సదుపాయం,విధి లైట్ల ఏర్పాటు తదితర సమస్యలన్నింటికీ త్వరలో పరిష్కారం చూపిస్తామని మీడియా సమావేశంలో తెలిపారు. తెలంగాణ రాక ముందు సమస్యల ఊబిలో నాగార్జున సాగర్ ఉండేదని కనీసం గ్రామ పంచాయితీకి కూడా నోచుకోకుండా ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేసి అభివృద్ధి కలగానే మిగిలాయి అని అన్నారు.ప్రభుత్వాలు మారినా షరా మామూలే అయ్యేది. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక నాగార్జున సాగర్ ను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవ చూపి మున్సిపాలిటీ గా చేసినంతరం గుణాత్మక మార్పు వచ్చిందని ఆమె తెలిపారు.3వ వార్డు హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కల సంరక్షణకు ప్రత్యేక దృష్టి సారించి మొక్కల పెరుగుదలకు కారణం అని . ప్రతిరోజూ ట్రాక్టర్ సహాయంతో మొక్కలకు నీటిని పోస్తూ ఏపుగా పెరిగేందుకు చర్యలు చేపట్టామన్నారు .వార్డులోని విధుల్లో పెద్ద ఎత్తున మొక్కలను నాటడంతో పాటు ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశామని నాటిన మొక్కలు ఏపుగా పెరిగి వార్డు కళకళలాడుతుందన్నారు.

# కరీంనగర్ లో ఎటు చూసినా అభివృద్ధి

బిసి, పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్, మే 26(అక్షర వెలుగు):** ఉద్యకారుడు పాలకుడైతే అభివృద్ధిని పరుగులెత్తిస్తాడనడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్పగా ఉదాహరణగా నిలుస్తారని బిసి, పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ లో ఎటు చూసినా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. నగరంలో 9.90 లక్షలతో చేపట్టనున్న కుర్మ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి మంత్రి గంగుల శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాకముందు కూడా ఇక్కడి ప్రజలు పన్నులు కట్టారు.అయినా అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు.కరీంనగర్ అభివృద్ధి కోసం ప్రభుత్వం వేల కోట్లు విడుదల చేస్తున్నదని చెప్పారు. కరీంనగర్ ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కేబుల్ బ్రిడ్జి,మానేర్ రివర్ ఫ్రంట్ నిర్మిస్తున్నామని చెప్పారు. తెలంగాణ ప్రజలు విధ్వంసాన్ని కోరుకోరని, అభివృద్ధిని కాంక్షిస్తారని అన్నారు. సీఎం కేసిఆర్ పాలనలో తెలంగాణలో మతకలహాలు లేకుండా శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయన్న మంత్రి బిజెపి నేత బండి సంజయ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలతో విధ్వంసాన్ని సృష్టించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు.మతకలహాలు ఉన్న ప్రాంతం అభివృద్ధికి నోచుకోదని ఇందుకు గుజరాత్ నిదర్శనంగా నిలుస్తోందన్నారు.అందుకే ఇక్కడికి ప్రపంచ స్థాయి కంపెనీలు రావడం లేదుని మంత్రి తెలిపారు. బండి సంజయ్ గడ్డపారతో తవ్వడం కాదు నిధులు తెచ్చి అభివృద్ధి చేయాలని హితవు పలికారు. 'మసీదులు తవ్వేందుకు సిద్ధమేనా" అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి గంగుల కమలాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ బాగుందని అన్నారు. సంజయ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. మసీదులు, దేవాలయాలు కూల్చాలని అనడం సరికాదన్నారు. అల్లర్ల వల్లే గుజరాత్‌కు కంపెనీలు రావడం లేదని తెలిపారు. బేషరతుగా సంజయ్ తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంజయ్ వ్యాఖ్యలు బాధాకరమని.. ఏ మతం వాళ్ళు కూడా ఇలాంటి వ్యాఖ్యలు ఒప్పుకోరని అన్నారు. సంజయ్ లాంటి వ్యక్తుల మాటల వల్ల.. తెలంగాణకు కంపెనీలు రావని మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు.

# తెలంగాణపై విషం చిమ్మిన ప్రధానిమోడీ






తెలంగాణ అమరుల గురించి మాట్లాడే అర్హత లేదు

8ఏళ్లుగా మాటలే తప్ప చేతలు లేని ప్రధాని

ఎనిమిదేళ్లలో వంద లక్షల కోట్ల అప్పులు చేశారు

మండిపడ్డ మంత్రి నిరంజన్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డిలు

**హైదరాబాద్, మే 26(అక్షర వెలుగు):** హైదరాబాద్ పర్యటనలో భాగంగా తెలంగాణపై మరోసారి విషం చిమ్మిన ప్రధాని నరేంద్ర మోదీపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి విరుచుకుపడ్డారు. బేగంపేటలో మోదీ చేసిన వ్యాఖ్యలను మంత్రి తీవ్రంగా ఖండించారు. తల్లిని చంపి పిల్లను బతికించారన్న మోదీకి తెలంగాణ అమరుల గురించి ఉచ్చరించే అర్హత లేదని తేల్చిచెప్పారు. మోదీ ప్రభుత్వంలో మాటలే తప్ప, చేతలు లేవన్నారు. స్వచ్ఛభారత్, భేటీ బచావో-భేటీ పడావో, జన్ ధన్, నోట్ల రద్దు, జీఎస్టీ, మేకిన్ ఇండియా ఇలా అన్ని పథకాలు, నినాదాలు, విధానాలు విఫలమైనవే అని విమర్శించారు. తెలంగాణలో బీజేపీకి చోటు లేదని స్పష్టం చేశారు. మోదీ అత్యాశకు పోతున్నారని నిప్పులు చెరిగారు. మోదీ, అమిత్‌షాలు దేశాన్ని అమ్ముతుంటే ఆదానీ, అంబానీలు కొనుక్కుంటున్నారని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ఎనిమిదేళ్ల పాలనలో రూ. 100 లక్షల కోట్ల అప్పుచేసిన మోదీ రేపు ఆగస్టు వరకు మరో రూ. 8 లక్షల కోట్ల ప్రతిపాదనలు తయారుచేసి పెట్టాడని మంత్రి తెలిపారు. రూ. 4 వేల కోట్లు పెట్టి తెలంగాణ రైతులు పండించిన ధాన్యం కొనమంటే మొహం చాటేసిన మోదీ, రూ.11 లక్షల కోట్ల కార్పోరేట్ అప్పులను మాఫీ చేయడం దారుణమన్నారు. గుజరాత్‌లో మూడు సార్లు ముఖ్యమంత్రిగా, రెండు సార్లు దేశ ప్రధానిగా ఉండి గుజరాత్‌లో కనీసం 24 గంటల కరెంటు ఇవ్వలేకపోయిన వ్యక్తి మోదీ అని నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. కేంద్రంలో 15 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉంటే నింపడం చేతగాని మోదీ.. యువకుల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. లాభాల్లో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా తెగనమ్మి దేశాన్ని అధోగతి పాలు చేసింది మోదీనే అని మంత్రి నిప్పులు చెరిగారు. మేకిన్ ఇండియాను నినాదానికి పరిమితం చేసి సేల్ ఇండియాను పరిచయం చేశారని ఎ÷-దదెవా చేశారు. ప్రపంచదేశాల ముందు భారత్‌ను నవ్వులపాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంధవిశ్వాసాలను నమ్మనంటున్న మోదీ అంధ భక్తులను తయారుచేసి పబ్బం గడుపుకుంటున్నాడని పేర్కొన్నారు. వాట్సప్ యూనివర్శిటీలో కట్టుకథలు తయారుచేసి, ప్రచారం చేస్తూ దేశంలో వివిధ రాష్ట్రాల్లో హింసను రెచ్చగొడుతున్నారని నిరంజన్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఇదిలావుంటే తెలంగాణపై ప్రధాని మోడీ విషం కక్కారని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ పర్యటనలో ఉన్న మోడీ... కేసీఆర్ పై తీవ్ర విమర్శలు చేశారు. కుటుంబ పాలనలో రాష్ట్రం బందీ అయిందన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీపై పల్లా రాజేశ్వర్ రెడ్డి విరుచుకుపడ్డారు. ప్రధాని హోదాలో ఉండి పచ్చి అబద్దాలు ఆడారని ఫైర్ అయ్యారు. రాష్ట్రానికి ఒక్క సంస్థను ఇవ్వకుండా అన్యాయం చేశారని ఆరోపించారు. మెడికల్ కాలేజీ, నవోదయ స్కూల్స్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రాష్ట్రానికి కేటాయించిన ఐటీఐఆర్‌ను రద్దు చేసిన చరిత్ర మోడీది కాదా అని నిప్పులు చెరిగారు.

# యూకేలో తొలి దళిత మేయర్

**హైదరాబాద్, మే 26(అక్షర వెలుగు):** భారత సంతతికి చెందిన నాయకురాలు యూకేలో రికార్డు సృష్టించారు.. ప్రతిపక్ష లేబర్ పార్టీ కౌన్సిలర్‌గా ఉన్న మొహిందర్ కె.మిధా.. పశ్చిమ లండన్‌లోని ఈలింగ్ కౌన్సిల్ మేయర్‌గా ఎన్నికయ్యారు. దీంతో.. యూకేలో తొలి దళిత మహిళా మేయర్‌గా రికార్డులకెక్కారు మొహిందర్ కె.మిధా గతంలో కౌన్సిల్‌కు డిప్యూటీ మేయర్‌గా పనిచేశారు. మంగళవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో 2022-23 తదుపరి ఏడాది కాలానికి మిధాను ఎన్నుకున్నారు. ఇక, మొహిందర్ మిధా ఈలింగ్ మేయర్‌గా ఎన్నికైనందుకు మాకు చాలా గర్వంగా ఉందని లేబర్ పార్టీ ఇన్ ఈలింగ్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఎన్నికలను బ్రిటిష్ దళిత సంఘాలు గర్వించదగ్గ ఘట్టంగా పేర్కొంటున్నాయి.. యూకేలో మొట్టమొదటి దళిత మహిళా మేయర్.. మాకు గర్వకారణమైన క్షణం అని ఆ దేశంలో దళిత హక్కులకు ప్రాతినిధ్యం వహిస్తున్న గొడుగు సమూహం అయిన ఫెడరేషన్ ఆఫ్ అంబేద్కరైట్ అండ్ బౌద్ధ సంస్థ చైర్మన్ సంతోష్ దాస్ అన్నారు. లండన్‌లో మే 5న జరిగిన స్థానిక ఎన్నికల్లో ఈలింగ్ కౌన్సిల్‌లోని డోర్మర్స్ వెల్స్ వార్డుకు లేబర్ కౌన్సిలర్‌గా తిరిగి ఎన్నికైన శ్రీమతి మిధా, గతంలో కౌన్సిల్‌కు డిప్యూటీ మేయర్‌గా పనిచేశారు.

# సంజయ్.. ముందు మసీదులకు, దర్గాలకు తేడా తెలుసుకో

ఎంపీ గా విఫలమైన సంజయ్.. ఉనికిని చాటే యత్నం

అమ్మడం అయిపోయింది.. తవ్వడం మొదలైంది.. ఇక ప్రజలు బిజెపి నీ తిరస్కరించడమే మిగిలింది...

మా అధినేత అసదుద్దీన్ ఒవైసీకు..నీకు పొలికా..అభివృద్ధి లోనా..గెలవడం లోనా..

సవాల్ చేసే దమ్ము నీకు లేదు..రాబోయే ఎన్నికల్లో గెలుస్తానని చెప్పగలవా..?

ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్



**కరీంనగర్, మే 26(అక్షర వెలుగు):** మసీదు, దర్గాహ్, ఈద్గాహ్, ఆశుర్‌ఖానాకు తేడా తెలియని బండి సంజయ్ బీజేపీకి రాష్ట్ర అధ్యక్షుడు ఎలా అయ్యాడని ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ప్రశ్నించారు. హిందూ ఏక్తా యాత్రలో బుధవారం బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై గులాం అహ్మద్ హుస్సేన్ గురువారం స్పందించారు. మసీదులలో ఐదు పూటలా నమాజ్ ఆచరిస్తారని, దర్గాహ్ అంటే మహనీయుల సమాధులు ఉండే చోటని, ఈద్‌గాహ్ అంటే కేవలం పండుగ నమాజ్ ఆచరించే ప్రదేశమని, ఆశుర్ ఖానా అంటే పీరీలు నిలబెట్టే స్థలమని చెప్పారు. మసీదులలో శవాలు ఉండవన్నారు. 800 సంవత్సరాలు ముస్లిం రాజుల ఏలుబడిలోనూ, 200 సంవత్సరాలు బ్రిటిష్ పాలనలోనూ దేశంలో హిందువుల, ముస్లింలు సోదరభావంతో కలిసిమెలిసే ఉన్నారని గుర్తు చేశారు. అప్పుడు లేని విభేదాలు, విద్వేషాలు ఇపుడే ఎందుకు వస్తున్నాయో ప్రజలు గమనిస్తున్నారన్నారు. బండి సంజయ్ మూడు సంవత్సరాలు ఎంపీగా ఎలాంటి అభివృద్ధి పనులు చేయకపోగా, వైషమ్యాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలతో రాజకీయ పబ్బం గడుపు కోవాలనుకుంటున్నారని ఆరోపించారు. ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడం సరి కాదన్నారు. బండి సంజయ్ తీరుతో విసిగి వేసారి. బేజారై బీజేపీకి చెందిన కార్పొరేటర్లు ఇటీవలే టీఆర్ఎస్‌లోకి వెళ్లారని చెప్పారు. కరీంనగర్‌లో రాజకీయ శూన్యత ఏర్పడిందని గ్రహించి, రాబోయే ఎన్నికలలో ఓటమి తప్పదని భావించి బండి సంజయ్ అవాకులు చెవాకులు పేలుతున్నారన్నారు. బండి సంజయ్‌కు దమ్ముంటే అభివృద్ధిలో టీఆర్ఎస్ ఎంపీలతో పోటీ పడాలని అహ్మద్ హుస్సేన్ హితవు పలికారు. స్వప్రయోజనాల కోసం, స్వార్థం కోసం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరన్నారు. సంజయ్ వందల కోట్లకు పడగలెత్తితే, సంజయ్‌ను నమ్ముకున్న కార్యకర్తలు మాత్రం పేదలుగా మారన్నారు. 2019 ఎన్నికలలో సంజయ్ ఇచ్చిన ఒక్క హామీని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల కోసం నెరవేర్చారా చెప్పాలన్నారు. 2019 ఎన్నికలలో సంజయ్ వెంట ఉన్నవారు ఇప్పుడు ఎందుకు లేరని ప్రశ్నించారు. బండి సంజయ్ చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని, మసీదు, మందిరాలపై రాజకీయాలు బంద్ చేసి, అభివృద్ధి, విద్య, ఉద్యోగం, ఉపాధి వైపు యువతను, దేశాన్ని తీసుకెళ్లాలని అన్నారు. అమాయక యువతను రెచ్చగొట్టి వారి జీవితాలను ఆగం చేయొద్దని సూచించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రంగ సంస్థలను, రోడ్లు, పోర్టులు, రైల్వేలు, విమానయాన సంస్థలను అమ్మివేసిందని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో మసీదు, మందిర్ పేరిట రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఈ నినాదాలు ఉపయోగపడుతున్నాయి తప్ప అభివృద్ధి, ఉద్యోగం, ఉపాధి ఊసే లేదని అన్నారు. ఏడేండ్లలో ప్రధాని మోదీ రూ. 80 వేల కోట్ల అప్పుతో దేశాన్ని దివాళా తీయించారని ఆరోపించారు. 70 ఏండ్ల భారతావనిలో హిందూ, ముస్లింలు కలిసి మెలసి జీవించారని, 2014 నుండి మోదీ ప్రధాని అయ్యాక విద్వేషాలు పెరిగాయన్నారు. హిందూ, ముస్లిం ధర్మాలలో పరమత సహనం పాటించాలని ఉంది తప్ప, ఎక్కడ కూడా ప్రజలను ఇబ్బందులకు గురి చేయాలని లేదన్నారు. బండి సంజయ్ ఈ విషయం తెలుసుకోవాలని హితవు పలికారు. తమ అధినేత అసదుద్దీన్ ఓవైసీ కీ సవాల్ చేసే నైతిక అర్హత, దమ్ము సంజయ్ కు లేదని, పాతబస్తీలో ఒవైసీ చేసిన అభివృద్ధి.. కరీంనగర్ లో 3 ఏండ్ల లో నీవు చేసిన అభివృద్ధి పై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో నీవు ఎంపీ, ఎమ్మెల్యే గా గెలుస్తానని చెప్పే దమ్ముందా సంజయ్ కు, ఎలాంటి అభివృద్ధి చేయకపోగా, మతాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవడం తప్ప అని విమర్శించారు.

# బండి సంజయ్ పై మంత్రి గంగుల ఫైర్

తెలంగాణ ప్రజలు శాంతిని కోరుకుంటారు... విధ్వంసాన్ని కోరుకోరు

సిఎం కెసిఆర్ పాలనలో, మతకలహాలు లేకుండా శాంతి భద్రతలు అధుపులో ఉన్నాయి

బండి సంజయ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలతో విధ్వంసాన్ని సృష్టించేందుకు యత్నిస్తున్నారు

గుడులను గడ్డపారతో తవ్వడం కాదు.. నిధులు తెచ్చి అభివృద్ధి చేయాలి

రెచ్చగొట్టే వ్యాఖ్యలను బండి సంజయ్ వెనక్కి తీసుకోవాలి.

మేము అభివృద్ధి చేసి ఓట్లు అడిగితే... బండి మత విద్వేషాలు రెచ్చగొట్టి ఓట్లు అడుగుతున్నాడు.

రాజకీయ లబ్ది కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం

ఇంకో మతం గురించి మాట్లాడడం ఏ మతం ఒప్పుకోదు



**కరీంనగర్ మే 26 (అక్షర వెలుగు):** బండి సంజయ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలతో తెలంగాణలో విధ్వంసం సృష్టించాలని ప్రయత్నిస్తున్నడాని బిసి సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఫైర్ అయ్యారు.. గురువారం నగరంలోని భాగ్యనగర్ లోని బీరప్ప ఆలయంలో 9 లక్షల 90 వేలతో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటి హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.పనుల ప్రారంభం కోసం తొలుత ఆలయానికి చేరుకున్న మంత్రి గంగుల... బీరప్పను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం... కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు..ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ గౌరవ ప్రదమైన ఎంపీ పదవిలో కొనసాగుతు మత విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేసినారు.. కెసిఆర్ పాలనలో తెలంగాణలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని.. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని చూసి ఓర్వలేక ..కేవలం రాజకీయ లబ్ది కోసమే యువతను రెచ్చగొడుతున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు.. బేషరతుగా ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని సూచించారు... బండి సంజయ్ కి తనను ఎంపిగా గెలిపించిన ప్రాంత ప్రజల పై అభిమానముంటే... కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి... అభివృద్ధి చేయాలే తప్ప... ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఇది ఏ మతం సహించదని... ఇప్పటికైనా బండి సంజయ్ తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని సూచించారు.

# ఎంపీ బండి సంజయ్ పై కేసు నమోదు చేయాలి

కరీంనగర్ టిఆర్ఎస్ మైనారిటీ లీడర్లు



**కరీంనగర్ మే 26 (అక్షర వెలుగు):** గత కొంత కాలంగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ రాష్ట్రంలోని ముస్లీంలను అతిదారుణంగా కించపరుస్తూ బహిరంగంగా మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో మంచిగా కలిసిమెలిసి ఉన్న హిందు, ముస్లీం, క్రైస్తవ సోదరులల్లో చిచ్చుపెట్టేలా మత విద్వేశ ప్రకటనలు చేస్తూ అందరిని భయ బ్రాంతులకు గురిచేస్తున్నాడు. తేదిబీ 25-05-2022 రోజున కరీంనగర్‌లో జరిగిన హిందు ఏక్తా యాత్రలో బండి సంజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పవిత్ర మసీదులను ద్వంసం చేస్తామని, మైనార్టీ రిజర్వేషన్లు, ఉర్దు బాషాను తొలగిస్తాం, మదర్‌సాలను తొలగిస్తామంటూ బహిరంగ ప్రకటన చేశారు. మసీదులను త్రవ్వుదాం అందులో దొరికే శవాలను మీరు తీసుకొండని శివలింగాలు మాకు ఇవ్వండని రెచ్చగొట్బే వాఖ్యాలు చేశారు. అర్జికల్ 14, 15 ప్రకారం సమానత్వం, 19 ప్రకారం వాక్ స్వతంత్రం, 21 ప్రకారం జీవించే హక్కు 25 ప్రకారం మత స్వేచ్చ, 26, 27 ప్రకారం మైనార్టీల ఆస్తులు, సంక్షేమం కోసం రాజ్యాంగంలో పొందుపరిచి ఉండగా ఆ రాజ్యాంగాన్నే పరిహాసం చేస్తూ రాష్ట్రంలోని ప్రజలను రెచ్చగొడుతూ గొడవలకు ఊసిగొల్పుతున్నాడు. కావున దయచేసి తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను తప్పు త్రోవ్వ పట్టించడానికి మత విద్వేశాలు రెచ్చగొడుతూ బహిరంగ ప్రకటనలు చేస్తున్న బండి సంజయ్ ద్వారా రాష్ట్రంలో సామారస్యాన్ని కాపాడాలని లేనియోడల బండి సంజయ్ ప్రకటనలతో మత ఘర్షనలు జరిగే అవకాశం ఉన్నందున బండి సంజయ్‌పై చట్టరిత్య చర్య తీసుకొని రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడాలని కరీంనగర్ టిఆర్ఎస్ మైనారిటీ లీడర్లు సాజిద్, ఇస్తిఅక్, నవాజ్, మరియు ఇతర కార్యకర్తలు టూ టౌన్ సిఐ కి ఎంపీ బండి సంజయ్ పై కేసు నమోదు చేయాలని వినతిపత్రం ఇచ్చారు.

# మీడియాకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలకు వివరణ ఇవ్వాల్సిందే

**ఆరోపణలు ఎదుర్కొంటున్న మున్సిపల్ కమిషనర్ పై విచారణ అనంతరం చర్యలు**

**శ్యామ్ హొటల్ పై నివేదిక అనంతరం చర్యలు: అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్**



**ఇబ్రహీంపట్నం, మే 26 (అక్షర వెలుగు):** జర్నలిజం అనేది ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే 4 వ స్థంభం లాంటిదని, నిజాలను నిర్భయంగా వెలికి తీస్తున్న పత్రికలకు, జర్నలిస్టులకు గుర్తింపు ఉంటుందని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతీకజైన్ అన్నారు. సమాచారం విషయంలో ప్రజల్లో మంచి విలువలు జర్నలిస్టుల ద్వారా పెరుగుతాయన్నారు. అదనపు కలెక్టర్ ప్రతిక్ జైన్ గురువారం మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా స్థానిక పత్రికామిత్రులపై మున్సిపల్ కమీషనర్ యూసుఫ్ పత్రికలను చులకన భావంతో చూస్తూ ఏ సమాచారమైనా మీకు ఇవ్వను అని, అదేవిధంగా శ్యామ్ రెస్టారెంట్ పై వివరణ విషయమై చేసిన వ్యాఖ్యలను ఆయనకు వివరించగా ఈ విషయం నా దృష్టికి ఇప్పుడే వచ్చిందని విచారణ చేసి కమిషనర్ పై చర్యలు తీసుకుంటానని విలేకరుల సమక్షంలో తెలిపారు






# ఫ్యాన్స్ కి బిగ్ షాక్ ఇవ్వబోతోందా?

టాలీవుడ్ లో గత కొంత కాలంగా హాట్ టాపిక్ గా మారిన మూవీ. రానా హీరోగా నటించిన ఈ చిత్రంలో క్రేజీ లేడీ సాయి పల్లవి హీరోయిన్ గా నటించింది. వేణు ఊడుగుల డైరెక్షన్ లో సుధాకర్ చెరుకూరి అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ మూవీని నిర్మించారు. డి. సురేష్ బాబు సమర్పకులుగా వ్యవహరించిన ఈ మూవీ గత కొంత కాలంగా రిలీజ్ ఆలస్యం అవుతూ వస్తోంది. భారీ చిత్రాలు చిన్న సినిమాలు రిలీజ్ అవుతున్నా గత కొన్ని నెలలుగా ఈ మూవీ రిలీజ్ పై ఎలాంటి క్లారిటీ లేకపోవడంతో ఈ సినిమాపై రిలీజ్ పై రక రకాల వార్తలు పుట్టుకొచ్చాయి. ఈ మూవీ ఓటీటీలో రిలీజ్ అవుతుందని థియేటర్లలో రిలీజ్ కావడం కష్టమేనంటూ పలు రకాల వార్తలు జోరుగా వినిపించాయి. అయితే ఎట్టకేలకు ఈ వార్తలకు ఫుల్ స్టాప్ పెడుతూ మేకర్స్ ఈ మూవీ రిలీజ్ డేట్ ని ప్రకటించారు. జూలై 1న ఈ మూవీ రిలీజ్ కానుందని స్పష్టం చేశారు. 50 రోజులకు మించి రిలీజ్ డేట్ వుండటంతో ఫ్యాన్స్ మరీ ఇన్ని రోజులు ఆగాల్సిందేనా అంటూ కామెంట్ లు చేయడంతో హీరో రానా సినిమాపై స్పష్టతనిచ్చారు. లేట్ అయినా సరే ఓ ఎపిక్ క్లాసిక్ మూవీని మీకు అందిస్తానని ప్రామిస్ చేస్తున్నానన్నారు. దీంతో ఈ మూవీపై రానా ఎంతో కాన్ఫిడెంట్ గా వున్నారనే విషయం స్పష్టమైంది. ఇదిలా వుంటే ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త సాయి పల్లవి అభిమానుల్ని షాక్ కు గురిచేస్తోంది. ఉత్తర తెలంగాణలో 90వ దశకంలో నక్సలిజం పాతాక స్థాయిలో సంచలనాలు సృష్టించింది. సినిమాలో సాయి పల్లవి పాత్రని ప్రియమణి ( భారతక్క) పాత్ర హత్య చేస్తుందట. దీంతో సాయి పల్లవి పాత్ర సినిమాలో ముగిసిపోతుందని తెలుస్తోంది. ఇది ఆమె ఫ్యాన్స్ కి నిజంగా షాకింగ్ విషయమే అంటున్నాయి ఫిల్మ్ వర్గాలు. ట్రాజెడీ ఎండింగ్ తో సినిమాకు దర్శకుడు వేణు ఊడుగుల శుభం కార్డు వేసినట్టుగా ఇన్ సైడ్ టాక్. అదిలాబాద్ లో జరిగిన ఓ యదర్థ ఘటనని తీసుకుని సాయి పల్లవి పాత్రని దర్శకుడు మలిచినట్టుగా తెలుస్తోంది. ఇన్ ఫార్మర్ గా ఆపోయపడిన నక్సల్స్ బృందం ఓ యువతిని హతమార్చారట. అదే యువతి స్ఫూర్తితో సాయి పల్లవి పాత్రనిలో డిజైన్ చేసినట్టుగా తెలుస్తోంది. ఈ తరహా షాక్ ని తెలుగు ప్రేక్షకులు ముఖ్యంగా సాయి పల్లవి అభిమానులు ఎలా స్వీకరిస్తారో చూడాలి.



# లైన్ లో మరో రెండు సినిమాలు

వరుస డిజాస్టర్ లతో సతమతమవుతున్న యువ హీరో విజయ్ దేవరకొండ తాజాగా ఇప్పుడు పూరి జగన్నాథ్ దర్శకత్వంలో "లైగర్" సినిమాతో బిజీగా ఉన్నారు. ఈ సినిమాపైనే ఆశలు పెట్టుకున్న విజయ్ దేవరకొండ ఈ సినిమా తర్వాత మరొక రెండు సినిమాలను లైన్ లో ఉంచాడు. ఒకవైపు పూరి జగన్నాథ్ దర్శకత్వంలో "జనగణమన" అంటూ మరొక సినిమా మొదలు పెట్టేసిన విజయ్ దేవరకొండ మరోవైపు "నిన్నుకోరి" ఫేమ్ శివ నిర్వాణ దర్శకత్వంలో సమంత హీరోయిన్ గా ఒక సినిమా షూటింగ్ తో కూడా బిజీగా ఉన్నారు. అయితే తాజాగా విజయ్ దేవరకొండ మరొక దర్శకుడికి ఇప్పుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఇండస్ట్రీలో ఉన్న పేరున్న డైరెక్టర్లలో ఒకరైన ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వంలో విజయ్ దేవరకొండ ఒక సినిమా చేయబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఈ సినిమాని నిర్మించబోతున్నట్లు తెలుస్తోంది. ఇదివరకు నాని హీరోగా అష్టాచమ్మా, జెంటిల్ మాన్ సినిమాలు తీసిన ఇంద్రగంటి "వీ" సినిమాతో మాత్రం పెద్దగా మెప్పించలేకపోయారు. ఈ సినిమా ఓటీటీ లో మంచి ధరకు అమ్ముడైనప్పటికీ ఆడియన్స్ నుంచి మాత్రం నెగిటివ్ రెస్పాన్స్ ను ఎక్కువగా అందుకుంది. కానీ ఒక కథ తో విజయ్ దేవరకొండ ను మెప్పించిన ఇంద్రగంటి ఇప్పుడు విజయ్ హీరోగా సినిమా మొదలు పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుంది.




# "నాగేశ్వరరావు" టైటిల్ తో నాగచైతన్య సినిమా

దర్శకుడు పరశురామ్ ఈమధ్యనే మహేష్ బాబు హీరోగా నటించిన "సర్కారు వారి పాట" సినిమా తో మర్చిపోలేని బ్లాక్బస్టర్ ని అందుకున్నారు. ఇక ప్రస్తుతం అభిమానులు అందరూ పరసురామ్ తదుపరి సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక పరశురాం ఇప్పుడు అక్కినేని నాగ చైతన్య తో ఒక సినిమా చేయబోతున్నారు. తాజాగా ఒక ఆసక్తికరమైన విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తాజా సమాచారం ప్రకారం పరశురామ్ ఈ సినిమాకి నాగేశ్వరరావు అనే టైటిల్ ని ఖరారు చేస్తున్నట్లు తెలుస్తోంది. టైటిల్ "నాగేశ్వరరావు" కాబట్టి ఈ సినిమాలో కూడా నాగచైతన్య పేరు నాగేశ్వరరావు అయ్యుండొచ్చు అని సమాచారం.అయితే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన ఇంకా వెలువడాల్సి ఉంది. గత కొంతకాలంగా పరశురాం నాగచైతన్యతో ఓ సినిమా చేయాలని అనుకుంటున్నారు కానీ ఈ సినిమా ఇప్పటికీ పట్టాలెక్కనుంది. ఈ సినిమా ఒక యాక్షన్ డ్రామాగా విడుదల కాబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమా టైటిల్ కి సంబంధించిన అధికారిక ప్రకటన మరియు సినిమా గురించిన మరిన్ని వివరాలు త్వరలో తెలియనున్నాయి. మరోవైపు నాగచైతన్య విక్రమ్ కుమార్ దర్శకత్వంలో హీరోగా నటిస్తున్న "థాంక్యు" సినిమా త్వరలోనే విడుదల కాబోతోంది.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com